ఎంపీ మల్లు రవిని సన్మానం చేసిన జడ్పి చైర్మన్ సరిత, గద్వాల కాంగ్రెస్ నాయకులు

ఎంపీ మల్లురవిని సన్మానం చేసిన జడ్పి చైర్మన్ సరిత, కాంగ్రెస్ నాయకులు

గద్వాల ప్రతినిధి జూన్ 5 ప్రభాతవార్త : నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని సిఎం రేవంత్ రెడ్డి నివాసంలో జడ్పి చైర్మన్ సరిత, తిరుపతయ్య లు ఘనంగా సన్మానం చేశారు. అత్యధిక మెజార్టీతో గెలిపించిన జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రజలకు పేరు, పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గద్వాల్ కాంగ్రెస్ పార్టీ ఇంజార్జీ సరిత తిరుపతయ్యలు మల్లు రవిని హైదరాబాద: లో సిఎం రేవంత్ రెడ్డి నివాసంలో కలిసి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట సింగిల్ విండో డైరెక్టర్ పెదొడ్డి రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకుడు ఆర్ తిరుమలేష్, మిల్లు వీరన్న, బోరుబండి వీరన్న, కొండపల్లి ఈశ్వర్, గంజి రాములు, కాంత్రి కుమార్ తదితరులు ఉన్నారు.

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి..

జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల ప్రతినిధి జూన్ 5 ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణకు పెద్ద ఎత్తున మొక్కలనునాటా ల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. బుధవారం గద్వాలలోని కొత్త హౌసింగ్ బోర్డు కాలనీ లోని పార్క్ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 5వ తేది ప్రపంచ పర్యావరణ దినోత్స వంగా జరుపు కుంటున్నామన్నారు. జిల్లాలో అటవీశాతంచాలా తక్కువగా ఉందని,ఇలాంటి పరిస్థితుల్లో ఎక్కువ మొక్క లనునాటి, రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రకృతిని ప్రేమిస్తూ పర్యావరణాన్ని రక్షించడం వలన ప్రకృతిమన భవిష్యత్తురాలకు మేలు చేసఉుంద న్నారు. ప్రతి ఇంటి ముందు మొక్కలను నాటడంతో వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుందని, చెట్లను కాపాడుకునేందుకు ప్రజలందరు సహకరిం చాలని పిలుపుని చ్చారు. అదేవిధంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని కూడా నివారించాలని, పాలిథిన్ వ్యర్థాలు భూమిలో కలవకుండా జాగ్రత్త పడితే భావితరాలకు మేలు చేసినట్లు అవుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శంకర్ సింగ్, ఇంజనీర్లు, నితీష్ రెడ్డి, ప్రహర్ణి, కృష్ణ, మెప్మా సిబ్బంది, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

మొక్క నాటుతున్న జిల్లా కలెక్టర్ సంతోష్

గ్రూప్ ప్రిలిమ్స్ పకడ్బందీగా నిర్వహించాలి

- నిబంధనలపై అవగాహన ఉండాలి
- చిన్న తప్పుకు ఆస్కారం లేకుండా సాఫీగా నిర్వహించాలి
- జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలి
- మొబైల్‌తో పాటు ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదు
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్
- గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, అబ్జర్వర్‌లు, రూట్ అధికారులకు శిక్షణ

మాట్లాడుతున్న శివేంద్ర ప్రతాప్ హాజరైన అధికారులు

మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 05 ప్రభాతవార్త : ఈ నెల 9న జరగనున్న గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ సూచించారు. అభ్యర్థుల భవిష్యత్తు దృష్ట్యా చిన్న తప్పుకు ఆస్కారం లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని పేర్కొన్నారు. బుధవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, అబ్జర్వర్లకు, రూట్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, అదనపు ఎస్పీ రాములుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ చీఫ్ సూపరింటెండెంట్లు, అబ్జర్వర్లు, టీజీపీఎస్సీ నిబంధనలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని పేర్కొన్నారు. ఆ మేరకు జాగ్రత్తగా గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించాలని సూచించారు. ఈనెల 9న ఉదయం 9 గం.ల వరకే పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు చేరుకోవాలని పేర్కొన్నారు. బయో మెట్రిక్ హాజరు విధానం ఉంటుందని తెలిపారు. 10 గం.లకు పరీక్ష కేంద్రాల గేట్లు మూసివేస్తారని చెప్పారు. ఉదయం 10.30 గం.ల నుంచి ఒంటి గంట వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్‌లు, అబ్జర్వర్‌లు పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. ఏ చిన్న తప్పు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పిడబ్ల్యుడి అభ్యర్థులకు గ్రౌండ్ ఫ్లోర్‌లో కేటాయించాలని అన్నారు. ఓఎంఆర్ షీట్లు, హాజరైన అభ్యర్థుల సంఖ్య తేడా రాకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. చీఫ్ సూపరింటెండెంట్‌లు, అబ్జర్వర్‌లు, డిపార్టుమెంట్ అధికారులు ఉదయం 6.30 గం.లకు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని అన్నారు. మొబైల్ ఫోన్లతో పాటు ఎలక్ట్రానిక్ వస్తువులు, క్యాలికులేటర్‌లు, డిజిటల్ వాచ్‌లు, పేజర్‌లు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి లేదని తెలిపారు. నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. పరీక్ష ప్రశాంతంగా సాగేలా ప్రతి అంశాన్ని పర్యవేక్షించాలని తెలిపారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాత కేంద్రాల్లోకి అనుమతించాలని సూచించారు. పరీక్ష కేంద్రంలో త్రాగునీటి సౌకర్య కల్పించాలని అన్నారు. అబ్జర్వర్‌లు ఒకరోజు ముందు పరీక్షా కేంద్రం సందర్శించి ఏర్పాట్లను, సీటింగ్ ఏర్పాట్లను పరిశీలించి చీఫ్ సూపరింటెండెంట్‌తో చర్చించాలని అన్నారు. పరీక్షా కేంద్రంలోకి ఇతరులను అనుమతించవద్దని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో సిసి కెమెరాలు సరిగా పని చేస్తున్నాయో లేదో ఒకరోజు ముందే చూసుకోవాలని పేర్కొన్నారు. పరీక్ష సాఫీగా నిర్వహించేందుకు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో రీజియనల్ కో ఆర్డినేటర్‌లు నాగరాజు, సుజీవన్, పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, అబ్జర్వర్లు, బయో మెట్రిక్ ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.

సబ్ జైలును అకస్మిక తనిఖీ చేసిన

జిల్లా ప్రధాన న్యాయమూర్తి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 05 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశానుసారం నాగర్‌కర్నూల్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ మరియు ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జీ డి.రాజేష్‌బాబు జిల్లాలోని సబ్‌జైలును అకస్మికంగా తనిఖీ చేశారు. ఖైదీలకు కల్పిస్తున్న మౌళిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఖైదీలకు అందిస్తున్న ఆహార పదార్థాలను, వంట గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కూరగాయలు, బియ్యం, నిత్యవసర వస్తువులను తనిఖీ చేసి స్టోర్ రూమ్, బ్రాత్‌ంలను పరిశీలించారు. జైలులోని సీసీ కెమెరాలు పనిచేసే విధంగా చూడాలన్నారు. లైబ్రరిని సందర్శించి ఖైదీలకు సరిపడ పుస్తకాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సబ్ జైల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరి జి.సబితా, జైలు సిబ్బంది కోర్టు సిబ్బంది తదితరులు ఉన్నారు.

సబ్ జైలును పరిశీలిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు

అక్రమ బంధం వల్లే బిజెపి గెలుపు..

నైతికంగా కాంగ్రెస్‌దే విజయం..

మీడియా సమావేశంలో సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితుడు, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్05 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా అహర్నిశలు నిద్రాహారాలు మాని కఠోర దీక్షతో పాలమూరు న్యాయ యాత్రగా మొదలైన నా ప్రయాణంలో కష్టపడి పనిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితుడు, కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మక్తల్, మహబూబ్‌నగర్, నారాయణపేట ఎమ్మెల్యేలు వాకిటి శ్రీహరి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, పర్ణికారెడ్డిలతో కలసి బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి మాట్లాడారు. ఎన్నికల్లో ఎంపిగా గెలిచిన, గెలవక పోయినా ప్రజా జీవితంలో ప్రజలకు సేవ చేయడమే పరమావధిగా తనకు కాంగ్రెస్ పార్టీ నాయకులు నేర్పిన మూల పునాది కాబట్టే తాను పాలమూరు ప్రజలకు అందుబాటులో ఉండి జిల్లా ప్రగతి కోసం ప్రజలకిచ్చిన హామీల సాధన కోసం ఎంపిగా గెలిపించాలని తనపై విశ్వాసంతో బలపరచి ఓట్లేసిన ప్రజల కోసం అలుపెరగని శ్రమతత్వంతో పని చేస్తానని ఆయన భావోద్వేగ స్వరంతో తెలిపారు. ఎంపిగా తాను గెలవకపోయినా ప్రజలకిచ్చిన మ్యానిఫెస్టో రూపొందించిన హామీలను తన శక్తి మేరకు ఈ ఐదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకత్వ సహకారంతో అత్యంత చిత్తశుద్ధితో పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు తానొక కార్యకర్తగా అందుబాటులో ఉండి కాపాడుకుంటానని పాలమూరు ప్రజల అభివృద్ధి కోసం పని చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో పగలు, రాత్రులు తేడా లేకుండా 5 నెలలుగా శ్రమించి పని చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అదేవిధంగా కనపడకుండా పనిచేసిన సోషల్ మీడియా సైనికులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నైతికంగా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయమని ఆయన పేర్కొన్నారు. పాలమూరులో బిజెపి, బిఆర్ఎస్ పార్టీల అక్రమ బంధంతో పుట్టిన గెలుపే తప్పా మరొకటి కాదని ఆయన ఆరోపించారు. మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన భాదోద్వేగానికి గురయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, జిల్లా జడ్పీ ఛైర్మన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, మున్సిపల్ కార్పోరేషన్ ఛైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్, పిసిసి నాయకులు వినోద్‌కుమార్, జహీర్ అక్తర్, డిసిసి నేతలు పురుషోత్తంరెడ్డి, బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న చల్లా వంశీచంద్‌రెడ్డి

ఇక పాలమూరు

అభివృద్ధిపైన దృష్టి..

- ఎంపి డికె అరుణకు పూర్తి సహకారం అందిస్తాం
- కేంద్రం నుంచి పెద్ద ఎత్తున నిధులు తేవాలి
- అభివృద్ధిపై దృష్టి సారించాలి : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 05 ప్రభాతవార్త : ఎన్నికలు ముగిశాయి, ఇక పాలమూరు అభివృద్ధిపైనే తమ దృష్టి ఉంటుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక నాయకులతో కలసి ఆయన పత్రికా సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విజయంకోసం బూత్ స్థాయి కార్యకర్త నుంచి రాష్ట్రస్థాయి నాయకుల వరకు అవిశ్రాంతంగా కృషి చేశారని వారందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆయన చెప్పారు. మహబూబ్‌నగర్ ప్రజలు డికె అరుణను మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థిగా విజయం సాధించిన డికె అరుణకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో 100 ఏళ్ల విధ్వంసం జరిగిందని, ఇది విద్య రంగమే కాని, వైద్య రంగమే కాని, ఆర్థిక వ్యవస్థనే కాదని వ్యవస్థలూ సర్వనాశనం చేశారని ఆయన మండిపడ్డారు. గత రెండు మూడు నెలల నుంచి ఎన్నికల కోడ్ వల్ల అభివృద్ధి పనులు ఆగిపోయాయని, ఇకపైన అభివృద్ధి కోసం పని చేస్తామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహబూబ్‌నగర్ అభివృద్ధి చేయాలని కంకణం కట్టుకున్నారని, ఆరోగ్యకరమైన పోటీ వాతావరణంలో డికె అరుణ కేంద్రం నుంచి అధిక నిధులు తేవాలని, డికె అరుణకు పాలమూరు అభివృద్ధిపైన గురుతరమైన బాధ్యత ఉంది ఆయన స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యేలంతా పాలమూరు అభివృద్ధి కోరే వారమే అని, పాలమూరు అభివృద్ధి విషయంలో ఎంపికి పూర్తి స్థాయిలో అన్ని విధాలా సహకరిస్తామని, మాకు ఎలాంటి బేషజాలు లేవని కేవలం పాలమూరు అభివృద్ధి మాత్రమే మాకు ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, ఎన్‌పి వెంకటేష్. సత్తూరు చంద్రకుమార్‌గౌడ్, ఫయీమ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, సిజె బెనహర్, రాములు యాదవ్, మల్లు నర్సింహ్మారెడ్డి, కిషన్‌నాయక్ పాల్గొన్నారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

కేసులపై న్యాయస్థానాల చుట్టూ

తిరగకుండా పరిష్కారం చేసుకోవాలి

లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారానికి కృషి చేయండి..

జిల్లా పోలీస్ అధికారులకు సూచించిన జిల్లా జడ్జి ఎం ఆర్.సునీత...!

వనపర్తి ప్రతినిధి జూన్ 5 ప్రభాతవార్త : జాతీయ లోక్‌అదాలత్ లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేందుకు పోలీసులు కృషి చేయాలని జిల్లా ప్రధాన్యాయ మూర్తి ఎంఆర్. సునీత సూచించారు. వనపర్తి లోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కోర్టు కార్యాలయంలో వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి తో సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా జడ్జి మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన జాతీయ లోక్‌అదాలత్ ను జిల్లాలోని అన్ని కోర్టులలో నిర్వహించనున్నట్లు తెలిపారు. లోక్‌అదాలత్‌లో కేసులు రాజీ చేసుకోవడం వల్ల కోర్టు ఫీజులు, సమయం

-మిగతా4లో..

జిల్లా ప్రధాన న్యామూర్తి తో సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి

ప్రచార ఆర్భాటానికే పరిమితమైన బిఆర్ఎస్..

కొల్లాపూర్, జూన్ 05 ప్రభాతవార్త : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డా. మల్లురవి గెలుపు నాగర్‌కర్నూల్ అభివృద్ధికి మలుపు అని మల్లు గెలుపు జూపల్లి కృషి ఫలితమేనని కొల్లాపూర్ మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ పెబ్బేటి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం చిన్నంబావి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. నాగర్‌కర్నూల్‌లో కాంగ్రెస్ పార్టీ గెలుపుపై హర్షం వ్యక్తం చేసిన ఆయన మాట్లాడుతూ ఎంపిగా మల్లురవి గెలుపులో కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు, చిన్నంబావి మండల ప్రజానీకానికి అందరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. గత అసెంబ్లీ ఎన్నికలలో మంత్రి జూపల్లి కృష్ణారావును దాదాపు 30 వేల ఓట్ల మెజార్టీతో ప్రజలు ఆదరించి అభిమానించి గెలిపించారని అదే పరంపరలో అభిమానాన్ని ఇసుమంత కూడా సడలించకుండా అంతకు రెండంతలు కష్టపడి 40 వేల మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన మల్లురవి గెలుపు కోసం కొల్లాపూర్ తాలూకాలలో మంత్రి జూపల్లి కృష్ణారావు నాయకత్వంలో అత్యధిక మెజార్టీ వచ్చినందుకు కార్యకర్తలను అభినందిస్తున్నామని అన్నారు. జూపల్లి పైన ప్రజలకు ఉన్న నమ్మకం దీన్నిబట్టి మనకు అర్థమవుతున్నదని అన్నారు. జూపల్లి పరిపాలన శాంతి భద్రత పరిరక్షకుడు కాబట్టే అభిమానంతో ఆయన నాయకత్వంలో పార్లమెంట్ ఎన్నికలలో భారీ మెజార్టీ తీసుకురావడం జరిగిందన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ అభ్యర్థులు డిపాజిట్ కూడా రాదని పసిగట్టి వారి కార్యకర్తలకు, నాయకులకు బిజెపికి ఓటు వేయాలని సూచించారని అన్నారు. బిజెపికి, టిఆర్ఎస్ అంతర్గత మద్దతు ఇవ్వడంతో బిజెపి స్థానాలు పెరిగాయన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఫలించిన జూపల్లి కృషి

మల్లుకే కొల్లాపూర్ ప్రజల మద్దతు

హత్య ఆరోపణలు బిఆర్ఎస్‌కు తగదు

మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ రామచంద్రారెడ్డి

మండలంలోని లక్ష్మిపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన హత్య విషయంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అయిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ప్రవీణ్‌కుమార్ దళిత జాతిని ఉద్ధరిస్తానని రాజకీయ ప్రవేశం చేసి దళిత ద్రోహిగా కెసిఆర్‌తో చేరి నైతిక విలువలను పోగొట్టుకున్న ఆయన లక్ష్మిపల్లిలో జరిగిన హత్యపై కృష్ణ ప్రసాద్ యాదవ్, మహేష్‌యాదవ్ హత్య చేసి గ్రామంలో లేకుండా పారిపోయినట్లు పలు వేదికలపై ప్రకటించడం సబబు కాదని, గ్రామానికి వచ్చి విచారణ చేస్తే వాళ్లు ఊర్లో ఉన్నారా ! లేక పారిపోయినారా! అర్థమవుతుందని సూచించారు. అనవసరంగా తప్పుడు ఆరోపణలు చేయవద్దని శ్రీధర్‌రెడ్డి బతికి ఉంటే రాజకీయంగా ఎదుర్కోలేరని రాజకీయ నాయకులు హత్య చేశారని అనడం రాజకీయ పరిపక్వత లేని తనమని అన్నారు. శ్రీధర్‌రెడ్డి బతికి ఉన్నప్పుడే జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో ఫలితాలలో

- మిగతా4లో..

ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నిర్మాణం పనులను

పరిశీలించిన ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల ప్రతినిధి జూన్ 5 ప్రభాతవార్త: గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ హస్పిటల్ నిర్మాణం పనులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పరిశీలించడం జరిగింది. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో వైద్య విద్యను అధిక నిధులు కేటాయించి 33 వైద్య కళాశాలలు మంజూరు చేశారన్నారు. కెసిఆర్ నాయకత్వంలో గద్వాల జిల్లాలో మెడికల్ కాలేజి మంజూరు చేసుకోవడం జరిగిందన్నారు. దాదాపుగా మెడికల్ కాలేజి నిర్మాణ పనులు పూర్తి కావడం జరిగిందన్నారు. త్వరలోనే అన్ని రంగులతో అన్ని పరికరాలతో ప్రజలకు అందుబాటులో తీసుకువచ్చి త్వరలో మెడికల్ కాలేజీ ఆసుపత్రిని ప్రారంభం చేసుకునేవిధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ సంవత్సరం మెడికల్ కాలేజీ అడ్మిషన్లు త్వరలోనే ప్రారంభం రావడం జరుగుతుందన్నారు. మెడికల్ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా, మెడికల్ కాలేజీలో అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసి, పేద ప్రజలకు వైద్యం అందించే విధంగా మా వంతు కృషి చేసి చేస్తాను అన్నారు.ప్రభుత్వ సహకారంతో కూడా అన్ని విధాలుగా మెడికల్ కాలేజ్ కినావంతు కృషి చేయడం జరుగుతుందనితెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్లు జంబు రామన్ గౌడ్,గడ్డం కృష్ణారెడ్డి, జి.వేణుగోపాల్, ఎంపీపీ విజయ్, మున్సిపల్‌వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్ మురళి,నాగిరెడ్డి,నరహరి,శ్రీనివాసులు,దౌలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,అంగడి బసవరాజు, మహబూబ్,నవీన్ రెడ్డి, భగీరథ ,వంశీ,కురుమన్న,మధునాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీ నిర్మాణం పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

రైతు బీమా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

గద్వాల ప్రతినిధి జూన్ 5 ప్రతినిధి: గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో మల్దకల్ పరిధిలోని మల్లెందొడ్డి గ్రామానికి చెందిన రైతు టీ.నాగేశ్ మరణించగా వారి కుటుంబ సభ్యులకు భార్య పద్మమ్మకు ప్రభుత్వం తరపున ఎమ్మెల్యే ఆర్థికసాయం అందించారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా రైతు బీమా ద్వారా 5 లక్షల రూపాయలు చెక్కును బుధవారం అందజేశారు. ఆపద స్థితిలో ఉన్న మమ్మల్ని ఆదుకున్నందుకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ్, జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణరెడ్డి, వేణుగోపాల్, కౌన్సిలర్ మురళి, మాజీ మండల సంఘం అధ్యక్షుడు సర్పంచు వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థికి ఆర్థికసాయం

గద్వాల్ జూన్ 5 ప్రభాతవార్త: గద్వాల్ నియోజకవర్గం మల్దకల్ మండలపరిధిలోని మద్దెల బండ చిన్న తాండగ్రామా నికి చెందిన సంతోష్ నాయక్ ఎంబీబీఎస్ వైద్య చదువు కోసం ఆర్థిక సాయం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి , జడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి , వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీచైర్మన్ శ్రీధర్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యరెడ్డి , పటేల్ ప్రభాకర్ రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి 10,000 చొప్పున మొత్తం 70 వేల రూపాయలు విద్యార్థి సంతోష్ నాయక్ కు ఆర్థిక సాయం అందజేసి మంచిగా చదువుకొని మీ గ్రామానికి తల్లిదండ్రులకు గద్వాల ప్రాంతానికి మంచి పేరు ప్రతిష్టలు వచ్చే విధంగా కృషి చేసి భవిష్యత్తులో పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విధంగాకృషి చేయాలని ఆకాంక్షించారు. నా చదువు కోసం ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే కి ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి..

-భూత్పూర్ పీహెచ్‌సీ ఎంఓ డాక్టర్ మొహ్మద్ అబ్దుల్ రబ్

భూత్పూర్,జూన్ 5,ప్రభాతవార్త : రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని భూత్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్(ఎంఓ) డాక్టర్ మొహ్మద్ అబ్దుల్ రబ్ అన్నారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని భూత్పూర్ మండల పరిషత్ కార్యాలయంలో మండల వైద్యశాఖ టాస్క్ ఫోర్స్ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా డాక్టర్ రబ్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరముందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకున్న చర్యల గురించి మండల ఆసుపత్రి ఎంఓ డాక్టర్ రబ్‌ను అడుగగా ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి నరేష్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డి,ఎంపీడీఓ ప్రభాకర్,ఎపీఎం శ్రీదేవి,సీహెచ్ఓ అయూబ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి..

జిల్లా నాయకుడు నందిపేట భాస్కర్

తెల్కపల్లి,జూన్ 05 ప్రభాతవార్త : ఈ నెల 10న మహాత్మా గ్రామీణ ఉపాధి చట్టం అమలు సవాలు అనే అంశంపై హైదరాబాద్‌లోని సుందర విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ వ్యకాస జిల్లా నాయకులు నందిపేట భాస్కర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో రాష్ట్ర సదస్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా అచల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగయ్య, ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్‌రాములు, ముఖ్య హద్దులుగా సదస్సుకు హాజరవుతారని తెలిపారు. అధిక సంఖ్యలో ఉపాధి కూలీలు, వ్యవసాయ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యకాస నాయకులు రామకృష్ణ, సిఐటియు నాయకులు బండారు హుస్సేన్, హమాలీ సంఘం నాయకులు వెంకటయ్య, రాముడు, నిరంజన్ పాల్గొన్నారు.

మహిళల సాధికారతతో సమాజాభివృద్ధి బాల్య వివాహాలను నిర్మూలిద్దాం

జిల్లా చైల్డ్‌లైన్ 1098 నిర్వాహకురాలు ప్రమీల

తెల్కపల్లి,జూన్ 05 ప్రభాతవార్త : మహిళల సాధికాతతో సమాజ అభివృద్ధి సాధ్యమని అందరి కలిసి కట్టుగా మూఢనమ్మకాలను, బాల్య వివాహాలను, బాల కార్మిక విధానాన్ని నిర్మూలిద్దామని నాగర్‌కర్నూల్ జిల్లా చైల్డ్‌లైన్ 1098 నిర్వాహకురాలు ప్రమీల అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వట్టిపల్లి గ్రామంలో బాలల హక్కుల పరిరక్షణపై, బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థపై పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాల్య వివాహాల నిర్మూలనకు కలిసి కట్టుగా కృషి చేయాలని బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. ప్రతి విద్యార్థి బడిలో ఉండాలని చిన్నారులను పనిలో ఉంచరాదని తెలిపారు. అదేవిధంగా బాలికల చదువుతోనే అంతరాలు రూపుమాపి సమ సమాజం ఏర్పడుతుందని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ రఘు, మేటుశివ, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర వ్యవస్థాపకుడి జన్మదిన వేడుకలు

కొత్తకోట జూన్ 5 ప్రభాతవార్త : స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఉస్మానియా యూనివర్సిటీ శాగంటి రాజేష్ జన్మదిన వేడుకలు కొత్తకోటలో ఉమ్మడి పాలమూరు వనపర్తి జిల్లా తరుపున విద్యార్థులు కేక్ కట్ చేసి రాజేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ ఉద్యమం లో క్రియాశీల పాత్ర పోషిస్తూ బడుగు బలహీన వర్గాలకు జరుగుతున్న అన్నాయాన్ని ఖండిస్తూ ఎంతోమంది పేద విద్యార్థులకు ఆసరాగా నిలిచిన రాజేష్ భవిష్యత్తులో మీరు ముందుకు వెళ్లాలని కిరణ్ కోరారు. ఈ సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ, రవి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలతో మూల్యాంకనం నిర్వహించాలి..

క్యాంపు అధికారి డా.శ్రీధర్ సుమన్.. ప్రారంభమైన సప్లిమెంటరీ స్పాట్ వ్యాల్యుయేషన్

మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 05 ప్రభాతవార్త : ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యుయేషన్ క్యాంపులో వివిధ సబ్జెక్టుల వారు మూల్యాంకనాన్ని తగు జాగ్రత్తలతో నిర్వహించాలని క్యాంపు అధికారి, జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా. శ్రీధర్ సుమన్ అన్నారు. బుధవారం తెలుగు, ఇంగ్లీష్, సంస్కృతం, సివిక్స్, గణితం, ఫిజిక్స్, ఎకనామిక్స్ ఏడు సబ్జెక్టుల ప్రారంభం సందర్భంగా ఎగ్జామినర్లకు తగు సూచనలిస్తూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పాట్ వాల్యుయేషన్ క్యాంపులో విధులు నిర్వహించేవారు బోర్డు నిబంధనల మేరకు అతి జాగ్రత్తగా మూల్యాంకనం చేయాలని అన్నారు. నిబంధనల మేరకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఐదు జిల్లాల ప్రిన్సిపాళ్లు, జూనియర్ లెక్చరర్లు ఈ మూల్యాంకనంలో పాల్గొన్నారు. బాలుర జూనియర్ కళాశాలలో స్టాట్ వ్యాల్యుయేషన్ క్యాంపులో కీలక విధులు నిర్వర్తిస్తున్న వ్యాల్యుయేషన్ అధికారుల వివిధ రిజిస్టర్లను, వసతులను పనితీరును పరిశీలించి ఎగ్జామినర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. మొదటి స్పెల్ మూల్యాంకన సిబ్బంది నియామకంతో పాటు క్యాంపు ఏర్పాట్లలో భాగంగా నీరు, ఫ్యాన్లు, డ్యుయల్ డెస్కులు, వాష్ రూంలు, క్యాంటిన్ తదితర ఏర్పాట్లు చేసినట్లు క్యాంపు అధికారి తెలిపారు. మూల్యాంకన సిబ్బంది క్యాంపు వేళలను ఖచ్చితంగా పాటించాలని ఉదయం 10 గం.ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు ఉదయం 15 పేపర్లు, మధ్యాహ్నం 15 పేపర్లు మదింపు చేయడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సిబ్బంది తమతమ సెల్‌ఫోన్లను చీఫ్ ఎగ్జామినర్ల వద్ద ఉంచాలని, మూల్యాంకన సమయంలో సెల్ ఫోన్లలో మాట్లాడరాదని సూచించారు. అనధికార వ్యక్తులు క్యాంపులో తిరగరాదని, సిబ్బంది అందరూ తప్పనిసరిగా ఐడెంటిటీ కార్డులు ధరించాలని సూచించారు. మూల్యాంకనంలో మార్కుల నమోదు, టోటలింగ్, బబ్లింగ్ తదితర అంశాల్లో చీఫ్ ఎగ్జామినర్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా జిల్లాల్లో మూల్యాంకన సిబ్బందిని తప్పక రిలీవ్ చేసేలా జిల్లా అధికారులు కళాశాలలకు తగు ఆదేశాలు జారీ చేయాలని, బోర్డు ద్వారా నియామకం అయి, రిలీవ్ చేయని కళాశాలలకు నోటీసులు జారీచేసి పెనాల్టీలు విధించడం జరుగుతుందని, ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపాళ్లు అధ్యాపకులను సకాలంలో మూల్యాంకన కేంద్రానికి పంపించాలని సూచించారు. ఈ సమావేశంలో చీఫ్ కోడింగ్ అధికారి రాజేశ్వర్‌రావు, ప్రిన్సిపాళ్లు భగవంతచారి, ఉమా మహేశ్వర్, అధ్యాపకులు రవిందర్, ఏసీఓలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీధర్ సుమన్

హాజరైన అధికారులు

అధికారులు సమన్వయంతో పనిచేయాలి..!!

- భూత్పూర్ మండల సమావేశంలో ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి

భూత్పూర్,జూన్ 5,ప్రభాతవార్త : అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి సమన్వయంతో పనిచేస్తూ అభివృద్ధి పనులు చేపట్టాలని భూత్పూర్ మండల పరిషత్ అధ్యక్షుడు కదిరే శేఖర్‌రెడ్డి అన్నారు.బుధవారం జరిగిన భూత్పూర్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించిన ఎంపిపి అధికారులకు పలు సూచనలు చేశారు.రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో రోడ్లు,డ్రైనేజీల నిర్మాణాలు చేపట్టి సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు ఎంపిపి కదిరే స్పందిస్తూ అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి సమన్వయంగా పనిచేయాలని,అభివృద్ధి పనుల్లో స్థానిక ప్రజాప్రతినిధుల్ని సంప్రదించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో సభ్యులు వ్యవసాయం,విద్య,వైద్యం,మిషన్ భగీరథ,విద్యుత్తు వంటి అంశాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి గ్రామాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు.ఈ కార్యక్ర మంలో వైస్ ఎంపిపి నరేష్,సింగిల్ చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డి,ఎంపిడీఓ ప్రభాకర్,డీటీ గీత,ఎంపీఓ శ్రీదేవి, ఎంపిటీసీలు రజిత,నిర్మల,రమణి,వెంకటేశ్వరి,ఊషయ్య,పుల్లయ్య,సాయిలుతో పాలు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

భూత్పూర్ మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి

సమావేశానికి హాజరైన అధికారులు,ఎంపిటీసీలు ఇతర నాయకులు

మొక్కలు నాటుదాం... పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం...

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 05 ప్రభాతవార్త: పెరుగుతున్న మానవాళికి అనుగుణంగా పర్యావరణాన్ని రక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు అన్నారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశానుసారం నాగర్‌కర్నూల్ జిల్లా న్యాయ సేవ అధికారిక సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ వంతు మొక్కలను నాటడం అలవాటు చేసుకోవాలని, తద్వారా పర్యావరణాన్ని కాపాడిన వారవుతారని తెలిపారు. భూభాగంపై 33 శాతం అడువులు ఉండాలి కానీ మానవ అవసరాలకు అనుగుణంగా అడువుల క్షీణత గురవుతుందని, తద్వారా వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటున్నాయని, సకాలంలో వర్షాలు కురియడం లేదని, అనావృష్టి సంభవిస్తుందన్నారు. పౌరులందరు పర్యావరణాన్ని పరిరక్షించడం తమ బాధ్యతగా భావించి స్వచ్ఛందంగా మొక్కలను నాటి అడవుల పరిరక్షణకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇంటి పరిసరాల్లో కానీ, ఉద్యోగం చేసే ఆవరణలో కానీ పలు రకాల మొక్కలు నాటడం ద్వారా వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరి జి.సబిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ పి.మౌనిక, పర్వత్‌రెడ్డి, శ్రీదేవి, శ్రీనివాస్‌రెడ్డి, దేవిక, కేశవరెడ్డి, న్యాయవాదులు, పోలీసులు, కోర్టు సిబ్బంది తదితరులు ఉన్నారు.

కోర్టు ఆవరణలో మొక్కలు నాటుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు

ఉపాధి కూలీల హక్కుల కోసం ఉద్యమించండి ..

ఆత్మకూర్ జూన్ 5 ప్రభాతవార్త : రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలు తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు పిలుపునిచ్చారు. బుధవారం రోజు ఆత్మకూరు మండలంలోని గుంటిపల్లి గ్రామంలో ఉపాధి కూలీల సమస్యలు తెలుసుకునేందుకు పని ప్రదేశానికి వెళ్లి ఆయన కూలీలను దర్శించి మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గడచిన పది సంవత్సరాలుగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు కుట్రలు చేస్తుందని కేంద్ర ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టేందుకు ఈ నెల 6న రాష్ట్రవ్యాప్తంగా ఆయా జిల్లా కేంద్రంలలో ఏర్పాటు చేసినటువంటి ధర్నా కార్యక్రమాలలో ఉపాధి కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీలకు కొలతలతో నిమిత్తం లేకుండా ప్రతిరోజు 600 రూపాయలు వేతనం చెల్లించాలని ఏడాదికి 210 దినాలను కచ్చితంగా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు ఉపాధి కూలీలు పనిచేస్తున్న ప్రదేశాలలో మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా తొలగించినటువంటి మేటీలను తక్షణమే ఆయా స్థానాలలో నియమించాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోలన కార్యక్రమాలను తీవ్రతరం చేరినట్లుగా ఆయన హెచ్చారించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గుంటుపల్లి గ్రామంలో ఉపాధి కూలీలను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు రాజు

వృక్షారోహణంతో పర్యావరణం పదిలం..

ఉప్పునుంతల, జూన్ 05 ప్రభాతవార్త : పర్యావరణం కలుషితం కాకుండా పదిలంగా ఉండాలంటే వృక్షాలను విరివిగా పెంచాలని మండల పంచాయతీ అధికారి నారాయణ, ఉపాధి హామీ ఎపిఓ సుదర్శన్‌గౌడ్ అన్నారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం మండల పరిధిలోని వెల్టూరు గ్రామంలో మొక్కలను నాటారు. అదేవిధంగా మండల కేంద్రంలో మండల పంచాయతీ అధికారి నారాయణ, ఈజిఎస్ ఎపిఓ సుదర్శన్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శులు రాజారత్నం, ఉమాశంకర్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారికి ఇరువైపులా చెట్లను నాటారు. ప్రతి ఒక్కరూ చెట్లను పెంచి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని వారన్నారు. వృక్షో రక్షితి రక్షిత: అన్నట్లుగా వృక్షాలను మనం రక్షిస్తే అవి మనల్ని ఎల్లప్పుడూ కాపాడుతాయని వారన్నారు. విరివిగా చెట్లను నరకడం వల్ల పర్యావరణంలో సమతుల్యత దెబ్బతిని సకాలంలో వర్షాలు కురవక కరువుఛాయలు ఏర్పడతాయని వారు పేర్కొన్నారు. అదేవిధంగా ఉష్ణోగ్రతలు పెరిగిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పారు. ప్రతి ఇంటికి ఒక మొక్కచొప్పున నాటి విధిగా దానిని పెంచాలని వారు కోరారు. పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వెల్టూరు గ్రామ స్మశాన వాటికలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఈజిఎస్ టెక్నికల్ అసిస్టెంట్ సింగోటం, పంచాయతీ కార్యదర్శి రాజారత్నం, ఉమాశంకర్, ఫీల్డ్ అసిస్టెంట్, మల్లయ్య, దేవేందర్, గ్రామ నాయకులు గుద్దటి బాలరాజు, అభితేజ్‌రెడ్డి, లాలుగౌడ్, నాగార్జున, సైదులు, లక్ష్మమ్మ, చెన్నయ్య, కూలీలు పాల్గొన్నారు.

ఉప్పునుంతలలో మొక్కలు నాటుతున్న ఈజిఎస్ సిబ్బంది

వెల్టూరులో పాదులు తీసి ప్రారంభిస్తున్న ఎంపిఓ నారాయణ

ఎంపీ మల్లురవికి శుభాకాంక్షలు తెలిపిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు

కల్వకుర్తి, జూన్ 05 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులుగా డాక్టర్ మల్లురవి భారీ మెజార్టీతో గెలుపొందారు. బుధవారం కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి డాక్టర్ మల్లురవిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తూ పేదల పట్ల అపారమైన గౌరవం పొంది పిలిస్తే పలికే నేతగా గుర్తింపు ఉన్న మల్లురవి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ జెండా ఎగురవేశారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్క కార్యకర్తకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నేడు ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సమావేశం

ఆత్మకూర్ జూన్ 5 ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో గురువారం రోజు ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఖండ సాంఘిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లుగా ఆత్మకూరు పట్టణ ఆర్ఎస్ఎస్ నాయకులు విలేకరులకు తెలిపారు గురువారం సాయంత్రం ఐదు గంటల నుండి ప్రారంభమయ్యే కండ సాంఘిక కార్యక్రమానికి పట్టణంలోని హిందూ బంధువులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాల్సిందిగా వారు తెలిపారు.

నీట్‌లో సత్తా చాటిన కూన మనస్వి...

వెల్దండ, జూన్ 05 ప్రభాతవార్త: వెల్దండ మండల కేంద్రానికి చెందిన కూన మనస్వి దేశ వ్యాప్తంగా జరిగిన నీట్ పరీక్ష ఫలితాల్లో 601 మార్కు లతో ఉత్తమ ప్రతిభ కనబర్చింది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు కూన శ్రీనివాసులు పద్మతో పాటు కుటుంబ సభ్యులు, మండల వాసులు విద్యార్థి మనస్విని అభినందించారు.

111వ రోజు కొనసాగుతున్న దీక్ష

రేవల్లి జూన్ 5 ప్రభాతవార్త : రేవల్లి మండల పరిధిలోని బండరాయిపాకుల గ్రామం శ్రీ ఏదుల వీరాంజనేయ ప్రాజెక్టులో బండరాయిపాకుల, కొంకలపల్లి 2015లో ముంపునకు గురయింది. కొందరికి పునరావసం డబ్బులు రాలేదు. ముగ్గురికి సంవత్సరాలు గడుస్తున్నా పరిహారం అందలేదు.111 రోజుల నుంచి దీక్ష చేస్తున్న అధికారుల నుండి ఎలాంటి సమాచారం లేదని అధికారుల నుండి ఎలాంటి సమాచారం లేదని అధికారుల తీరుకు నిరసనగా బాధితులు దీక్ష 111 రోజుకు చేరింది. స్పందించడం లేదని వ్యక్తం చేస్తున్నారు. దీక్ష చేస్తూ వారి నిరసనను తెలియజేశారు. అధికారులు స్పందించే వరకు దీక్ష విరమించమని అన్నారు. నెలల గడుస్తున్నా మాకు పునరావసం డబ్బులు, కొత్త గ్రామంలో ఇండ్ల స్థలాలు ఇవ్వడంలేదని పాత గ్రామంలో దొంగల బెడద ఉందని మాకు భద్రత కల్పించాలని వారు కోరారు. అధికారులు స్పందించే వరకు దీక్ష విరమించేది లేదని అవసరమైతే దేనికైనా ముందుకు పోతానని సుకుమార్ రెడ్డి అన్నారు. ఒక టోకెన్ నెంబర్ ఇచ్చాను. కానీ ఎలాంటి నష్టపరిహారం నగదును ఖాతాలో జమ్మ చేయలేదని అన్నారు. గ్రామంలో కొందరు టెంటు ఎత్తుకెళ్లారు. దీక్షను భంగం చేయాలని చూస్తున్నారు. నష్టపరిహారం డబ్బులు ఇవ్వాలని అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాడు.

చెట్లను పెంచుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

ఉపాధి కూలీలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

అడ్డాకుల,జూన్ 05 ప్రభాతవార్త : ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అడ్డాకుల మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలు చెట్లు నాటారు. ఈ సందర్భంగా ఈసీ, ఏపిఓ మాట్లాడుతూ మనమందరం కూడా పర్యావరణాన్ని కాపాడే బాధ్యతగా ప్రతి ఒక్కరం మన పరిసరాలలో మన పొలంలో, ఇంటి దగ్గర చెట్లు నాటుకొని పర్యావరణాన్ని కాపాడాలని వారు సూచించారు. చెట్లు పెంచడం ద్వారా వర్షాలు కురుస్తాయి, మంచి పంటలు పండుతాయి, అనేకమైన లాభాలు కూడా రైతులకు, కూలీలకు అందరికీ లాభదాయకంగా ఉంటుందని వారు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధి కూలీలు, ఈసీ, ఏపిఓ తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు ర్యాంకులను ప్రకటించే ప్రచారం చేస్తున్న స్కూళ్ల కాలేజిలపై చర్యలు తీసుకోవాలి

బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శివ నాయక్

వనపర్తి ప్రతినిధి జూన్ 5 ప్రభాతవార్త : వనపర్తి జిల్లాలోని ప్రైవేట్ స్కూల్, కాళాశాలలు పర్సంటెజ్ లను కరపత్రాలలో ముద్రించి విద్యార్థి తల్లిదండ్రులను మోసం చేస్తున్న ప్రైవేట్ స్కూల్, కళాశాలలు యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని బుధవారం నాడు డిఐఈఓ, డిఈఓ అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వనపర్తి జిల్లాలో మామ్స్ విజన్ హైస్కూల్ లో పదవ తరగతిలో 10/10 రాకున్నా కూడా గత 2019 లో ఉన్న స్టూడెంట్‌కి 10/10 వస్తే ఈ అకడమిక్ ఇయర్లో తప్పుడు ప్రచారం చేస్తున్న ప్రైవేట్ యాజమాన్యులు ప్రైవెటు స్కూల్లకు , కళాశాలకు ఎటువంటి సంబంధం లేకున్నా కూడా ప్రభుత్వం నుంచి పర్మిషన్ లేకున్నా కూడా ప్రభుత్వం నుంచి పర్మిషన్ లేకుండా స్కూల్‌కు వచ్చినా ర్యాంకులు పెట్టుకోకుండా విద్యార్థుల తల్లిదండ్రులను తప్పు ధ్రువ పట్టిస్తున్న కళాశాల క్యాంకులను కూడా పెట్టుకుంటున్న యాజమాన్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

రేవల్లి జూన్ 5 ప్రభాతవార్త : రేవల్లి మండలం పరిధిలోని నాగపూర్, రేవల్లి, చెన్నారం, కేశంపేట గ్రామాలలో గల విత్తన డీలర్ల దుకాణాలు మండల వ్యవసాయాధికారి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖిల్లో భాగంగా విత్తన డీలర్లకు పలు సూచనలు చేయడం జరిగింది. రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే విక్రయించాలి. కల్తీ, నకిలీ విత్తనాలు విక్రయించరాదు. విత్తనాలు తీసుకున్న రైతులకు కచ్చితంగా రసీదు ఇవ్వాలి విత్తనాలు ఎమ్మార్‌పి ధర కన్నా ఎక్కువ విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయి. కృత్రిమ విత్తనాల కొరత రైతులకు సృష్టించరాదు. లేబుల్, ప్యాకింగ్ లేని విత్తనాలు రైతులకు విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయి. 7.బిటి-3 పత్తి విత్తనాల విక్రయానికి భారత ప్రభుత్వం అనుమతి లేదు కాబట్టి డీలర్లు బిటి-3 పత్తి విత్తనాలు రైతులకి విక్రయించరాదు. ఈ కార్యక్రమంలో ఎఓ అనిల్‌కుమార్, హెడ్ కానిస్టేబుల్ జగదీష్, మండల గీర్దావర్ శంకర్ ఉన్నారు.

జామ్ స్క్వాష్ తయారీపై మహిళలకు శిక్షణ

రాజాపూర్, జూన్ 05 ప్రభాతవార్త : జామ్, స్క్వాష్‌ల తయారీపై ఐసిఏఆర్ ఎస్సీ సబ్‌ప్లాన్ నోడల్ అధికారి డా. సీమ, డా. విజయలక్ష్మి, ప్రొ॥ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రంగారెడ్డిగూడ గ్రామంలో మహిళలకు ప్రొ॥ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నోడల్ ఆఫీసర్ డా. సీమ, డా. విజయలక్ష్మి, జామ్‌లు, స్క్వాష్‌లు, టాఫీలు, కెచప్‌లపై షెడ్యూల్ కులాలకు చెందిన దాదాపు 40 మంది మహిళలకు తయారీలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడి ఆదాయ లబ్ది పొందడానికి ఇదొక మంచి మార్గమని ప్రొఫెసర్ హెడ్ డా. సుప్రజ పేర్కొన్నారు. పిల్లలు, మహిళలు పౌష్టికాహారం ఎలా తీసుకోవాలో రాబోవు కాలంలో ఆహార ఉత్పత్తులు ఎలా తయారు చేసుకోవాలో వివరించారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ముందంజలో ఉందంటూ పేర్కొన్నారు. కార్యక్రమంలో డా. నీల్‌రాణి, సుప్తా సర్కార్, డా.ఎం. సుజాత, ఎస్. సుచరిత, ఎం. స్వప్న, శ్రీఫుడ్ అండ్ న్యూట్రిషన్ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక వ్యాక్సినేషన్ పూర్తి చేయాలి

ఉప్పునుంతల,జూన్ 05 ప్రభాతవార్త : వ్యాధి నిరోధక వ్యాక్సినేషన్ 100 శాతం పూర్తి చేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. రవికుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఉప్పునుంతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పని చేస్తున్న పల్లె దవాఖానాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో నిర్వహిస్తున్న ఇమ్యునైజేషన్ కార్యక్రమం తీరును ఆయన పరిశీలించారు. ఉప కేంద్రాలలో అమలు చేస్తున్న వ్యాక్సినేషన్ తీరు వాటికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ప్రతి బుధవారము, శనివారం నిర్వహించే వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో చిన్నారులకు వ్యాక్సినేషన్ 100 శాతం పూర్తి చేయాలని అదేవిధంగా ఆరోగ్య ఉప కేంద్రంలో సిబ్బంది సమయ పాలన పాటించాలని, వ్యాక్సిన్ నిల్వ చేయు పద్ధతిలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా చూడాలని సూచించారు. అదేవిధంగా జులై మొదటి వారంలో అడల్ట్ బిసిజి వ్యాక్సినేషన్ 18 సంవత్సరాలు పైబడిన వారికి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎంపిహెచ్ఓ కేశవులు, డిఐఓ డా.రవికుమార్, ఫార్మాసిస్టు శ్రీనివాసులు, ఎంపిహెచ్ఈఓ మధునాయక్, పీహెచ్ఎన్ జోన్స్, ఏఎన్ఎంలు లక్ష్మిదేవి, వీణ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి సేవా సమితి ఆధ్యర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ

వెల్దండ, జూన్ 05 ప్రభాతవార్త:మండలంలోని కొట్ర గ్రామానికి చెందిన నీరటి మొగులమ్మ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని కొట్ర గ్రామ సేవా సమితి అధ్యక్షులు పొనుగోటి రవీందర్‌రావు ఆధ్వర్యంలో సేవా సమితి సభ్యులు బుధవారం పరామర్శించి 25 కిలోల సన్నబియ్యం, 9 రకాల నిత్యావసర సరుకులను అందించారు. పేదలకు అండగా నిలువాలన్నదే కొట్ర గ్రామ సేవా సమితి లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు నాగరాజుగౌడ్, భూత్కూరి మల్లేష్, వీరేందర్, నీరటి నర్సింహ్మ, రామస్వామి, సహదేవ్, శ్రీశైలం, నీరటి కుమార్, తిరుపతయ్య, ఆంజనేయులుతో పాటు కుటుంబ సభ్యులు బాల్‌చంద్రయ్య, మల్లేష్, శివ తదితరులు ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..

మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 05 ప్రభాతవార్త : పర్యవరణానికి అనుకూలమైన చర్యలు తీసుకోవడానికి అవసరమైన అవగాహనను పెంచడానికి ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు డా.బిఆర్ఆర్ కళాశాల వృక్షశాస్త్ర అసోసియేట్ ప్రొ॥ డా. సదాశివయ్య తెలిపారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా పర్యావరణ యొక్క ప్రాముఖ్యతను ఆయన వివరించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని జీవ వైవిధ్యతోనే మానవ భవిష్యత్తు ఆధారపడి ఉందని స్పష్టం చేశారు. పర్యావరణ హితం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిషేధించాలని కోరారు.

మొక్క నాటిన జడ్పీ వైస్ ఛైర్మన్ ...

పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం జడ్చర్ల మండలంలోని మురంబావి తండాలో జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ కోడుగల్ యాదయ్య మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. జీవకోటి పరిరక్షణ మన అందరి బాధ్యత అన్నారు. అందుకు ప్రతి ఒక్కరం మొక్కలను నాటాలన్నారు.

ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో...

జడ్చర్ల పట్టణంలో బుధవారం ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షురాలు బాలమణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం భావితరాలను కాపాడుకుందాం పర్యావరణ పరిరక్షణకై మనందరి బాధ్యత ఆకుపచ్చని చెట్లను పెంచుదామన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ సంచులు వదిలిపెట్టి బట్ట బ్యాగులు వినియోగించాలని కోరారు. ఇంటి ఆవరణలో చెట్టు నాటడం పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం అన్నారు. కార్యక్రమంలో సంస్కార భారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ, గోపాల్‌గౌడ్ మహిళలు పాల్గొన్నారు.

డా.బిఆర్ఆర్ కళాశాల వృక్షశాస్త్ర అసోసియేట్ ప్రొ॥ డా. సదాశివయ్య

డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటుతున్న డా. సదాశివయ్య.

మొక్కనాటి నీళ్లు పోస్తున్న జడ్పీ వైస్ ఛైర్మన్ యాదయ్య

మొక్కలు పంపిణీ చేస్తున్న ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటీ సభ్యులు

కర్నూల్ ఎమ్మెల్యే, నంద్యాల ఎంపీలకు ఘన సన్మానం...

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 05 ప్రభాతవార్త: ఇటీవల వెలువడిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్‌సభ ఫలితాల్లో గెలుపొందిన నంద్యాల ఎంపీ భైరెడ్డి శబరి, కర్నూల్ ఎమ్మెల్యే టి.జి భరత్‌లను ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. కర్నూల్‌లోని మౌర్య ఇంటర్నేషనల్ హోటల్‌లో నిర్వహించిన అభినందన సభలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర విద్యాకమిటీ చైర్మన్, మల్లిఖార్జున అన్నసత్ర చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్, నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణల ఆధ్వర్యంలో టి.జి. భరత్‌ను శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. నంద్యాల ఎంపీగా గెలుపొందిన భైరెడ్డి శబరిని కర్నూల్‌లోని ఆమె నివాసంలో కలిసి శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా ఎంపీ తండ్రి భైరెడ్డి రాజశేఖర్‌రెడ్డిని కూడా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు. అంతకు ముందు మాజీ రాజ్యసభ సభ్యులు, ఆర్యవైశ్య మహాసభ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య నాయకులు టీ.జీ వెంకటేష్‌ను శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం పలు విషయాలను టీ.జీ వెంకటేష్‌తో అన్నసత్ర చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్, నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు చర్చించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్, అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, ప్రచార కార్యదర్శి మిర్యాల రాజయ్య, సాయికిశోర్, వెల్దండ, వంగూరు మండలాల అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, మేడిశెట్టి సురేష్, సభ్యులు దర్శి సాయిరాజు, డివి.నారాయణ, సురేందర్ తదితరులు ఉన్నారు.

కర్నూల్ శాసనసభ్యుల టీ.జి.భరత్‌ను సన్మానిస్తున్న ఆర్యవైశ్య మహాసభ నేతలు

నంద్యాల ఎంపీ భైరెడ్డి శబరిని సన్మానిస్తున్న ఆర్యవైశ్య మహాసభ నేతలు

సంబరాలు అడ్డుకోవడం కాదు అభివృద్ధిలో పోటీపడాలి ..

ఆత్మకూర్ జూన్ 5 ప్రభాతవార్త : సార్వత్రిక ఎన్నికల్లో మహబూబ్‌నగర్ పార్లమెంటు అభ్యర్థిగా డీకే అరుణమ్మ గెలుపును ఆస్వాదిస్తూ బిజెపి కార్యకర్తలు చేస్తున్న సంబరాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అడ్డుకోవడం సరికాదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు మంగళవారం రోజు సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీగా గెలుపొందిన అరుణమ్మను శుభాకాంక్షలు తెలియజేస్తూ నర్వ ఆత్మకూరు పట్టణలలో బిజెపి కార్యకర్తలు బాణాసంచాలు కాల్చి సంతోషం వ్యక్తం చేసేందుకు చేసిన ప్రయత్నాలను అధికార పార్టీ నాయకులు అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు కాంగ్రెస్ నాయకులు సంబరాలను అడ్డుకోవడం కాదని రాష్ట్రంలో కానీ దేశంలో కానీ అభివృద్ధిలో బిజెపి పార్టీతో పోటీ పడాలి అని అయన సూచించారు రాష్ట్రంలో మఖ్తల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి ఉండగా మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలుగా బిజెపి పార్టీకి చెందిన అరుణమ్మ ఉన్న విషయాన్ని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గుర్తించాలని లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదురుకొవాల్సి వస్తుందని ఆయన హెచ్చారించారు బిజెపి నాయకులు అరుణమ్మ గెలుపు కోసం చేసిన స్ఫూర్తితో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు శతవిధాల కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు బుధవారం ఆత్మకూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక బిజెపి నాయకులు విజయ్ అశ్విన్ కుమార్ రాజు ఆనంద్ బాలకృష్ణ ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి

ఎరువుల దుకాణ యజమానులు నకిలీ విత్తనాలు

అమ్మితే లైసెన్సులు రద్దు చేస్తాం :ఏడిఏ,దామోదర్

అమరచింత జూన్ 5 ప్రభాతవార్త : వర్షాకాలం సీజన్లో రైతులకు ఎరువుల దుకాణ యజమానులు నకిలీ విత్తనాలు అమ్మితే షాప్ లైసెన్సులను రద్దు తో పాటు కేసులు నమోదు చేస్తామని ఆయన ఎరువుల దుకాణ యజమానులను హెచ్చరించారు. బుధవారం అమరచింత మండల పరిధిలోని ఈర్లదిన్నె, కృష్ణంపల్లి, చింత రెడ్డిపల్లెతోపాటు అమరచింత మున్సిపల్ కేంద్రంలోని శ్రీనివాస్ ట్రేడర్స్ తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఎరువుల దుకాణంలో బిల్లు బుక్కులను, ఎరువుల నిల్వలను పరిశీలించారు. అమరచింత పట్టణంలోని శ్రీనివాస ట్రేడర్స్ యజమాని లైసెన్సులో పొందుపరుచని ఒక లక్ష, 11,527 పిలువగల సూక్ష్మ పోషకాల అమ్మకాలను నిలుపుదల చేశామని ఆయన తెలిపారు. రైతులు నకిళీ విత్తనాలు విక్రయించకుండా లైసెన్స్ కలిగిన ఎరువుల దుకాణలలో రైతులు కొనుగోలు చేయాలని ఆయన రైతులను కోరారు. రైతులు ఎరువులు, పురుగుల మందులు, విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు ఎరువుల దుకాణం యజమాని దగ్గర రసీదులు తీసుకోవాలని రసీదులను రైతులు జాగ్రత్తగా భద్రపరచుకోవాలని ఆయన రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో అమరచింత మండల వ్యవసాయ అధికారి, వినయ్ కుమార్, డిప్యూటీ తాసిల్దార్, రెడ్డినాయక్, హెడ్ కానిస్టేబుల్ , రాములు పాల్గొన్నారు.

అమరచింత మండలంలో ఎరువుల దుకాణాలను తనిఖి నిర్వహిస్తున్న అధికారులు

నేటినుంచి బడిబాట.. జూన్ 6 నుండి 19 వరకు

బడి ఈడు పిల్లలందరిని బడిలో చేర్పించే విధంగా ప్రణాళిక అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు భాగస్వామ్యం

ఉప్పునుంతల,జూన్ 05 ప్రభాతవార్త : నేటినుంచి జూన్ 19 వరకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి రామారావు తెలిపారు. ఈ మేరకు ఉన్నతాధికారుల నుంచి రోజువారి కార్యక్రమాల షెడ్యూల్ విడుదల చేయడం జరిగిందని ఆయన తెలిపారు. బడిబాట కార్యక్రమంలో బడి ఈడు పిల్లలందరూ బడిలో చేర్పించుటకు లక్ష్యంగా ప్రణాళికను తయారు చేసుకోవాలన్నారు. మా ఆదర్శ పాఠశాల కమిటీల భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల సిబ్బంది బడిబాట కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ నెల 6వ తేదీన ఆయా గ్రామాలలో విలేజ్ ఆర్గనైజేషన్ సమావేశాన్ని నిర్వహించి ఈ సమావేశానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ సభ్యులను మహిళా సమాఖ్యలను యువకులను యువజన సంఘాలు పూర్వ విద్యార్థులను భాగస్వామ్యం చేయాలన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా బడి ఈడు పిల్లలు ప్రభుత్వ స్కూల్లో చేరే విధంగా ప్రతిజ్ఞ చేయించాలన్నారు. 7న ఇంటింటిని సందర్శించి బడీడు పిల్లలను నమోదు చేసుకోవాలని విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్‌ను అప్డేట్ చేయాలన్నారు. 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఇంటింటిని సందర్శించి బడి మానేసిన విద్యార్థులను గుర్తించి వారిని ప్రభుత్వ స్కూల్లో నమోదు చేయడం, అంగన్‌వాడి కేంద్రాల్లో బడి ఈడు పిల్లలను గుర్తించి సమీప పాఠశాలలో నమోదు చేయడం తల్లిదండ్రులను కలిసి వారికి అవగాహన కల్పించడం బడి పిల్లలను బడిబాట కార్యక్రమంలో నమోదు చేసుకొనుటకు అడ్మిషన్ పత్రాలను పూర్తి చేయడం గ్రామంలో ప్రజలందరని చైతన్యపరిచి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాల్సిందిగా తగిన ప్రణాళికను రూపొందించుకోవాలన్నారు. 11వ తేదీన గ్రామసభను ఏర్పాటు చేసి బడిబాట వివరాలను తెలియజేయడము 12న పాఠశాలల ప్రారంభోత్సవానికి సిద్ధం చేయడం దీనికిగాను పాఠశాలలను అందంగా తీర్చిదిద్దడం కోసం మామిడి తోరణాలు, రంగోలి, పెయింటింగ్ తదితర వంటివి పూర్తి చేసుకోవాలి. 13న ఎఫ్ఎల్ఎన్ ఎల్ఐపి కృత్యాలను తరగతి వారిగా ప్రదర్శించడం 14న అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్మన్ సభ్యులు తల్లిదండ్రులు మహిళా సమైక్య అంగన్‌వాడి, గ్రామస్తుల సమక్షంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని చేపట్టడం ఉన్నత పాఠశాలలో బాలసభలు నిర్వహించడం, 15న గర్ల్ చైల్డ్ ఎడ్యేకేషన్ డే నిర్వహించడం ప్రత్యేక అవసరాలు కలిగిన వారిని గుర్తించి భవిత సెంటర్లకు సమాచారం ఇవ్వడం, 18న డిజిటల్ తరగతుల పట్ల అవగాహన కల్పించుట పాఠశాల ప్రాంగణాలలో మొక్కలు నాటడం, 19న స్పోర్ట్స్ డే నిర్వహించడం పాటల పోటీలలో ప్రతి విద్యార్థి పాల్గొనే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. 6 నుంచి 11వ తేదీ వరకు చేపట్టే కార్యక్రమాలను ఉదయం 7 గం.లనుండి 11 గం.ల వరకు పూర్తి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే విజేయుడు

అలంపూర్ జూన్ 5 ప్రభాతవార్త: అలంపూర్ నియోజకవర్గం లోని ఉండవెల్లి మండల పరిధిలోని పుల్లూరు గ్రామానికి చెందిన పెద్ద అయ్యన్న అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే విజేయుడు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం భౌతికకాయానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం అంత్యక్రియలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట ఎంపీటీసీ, మద్దిలేటి రఘురెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

వైద్య విద్యలో మెరిసిన గ్రామ యువకుడు

అయిజ జూన్ 5 ప్రభాతవార్త: మండల పరిధిలోని సంకాపురం గ్రామానికి చెందిన కుర్వ లింగన్న కుమారుడు కురువ వేణుగోపాల్ మెడిసిన్‌లో సీటు సాధించడంతో పలువురు అభినందిస్తున్నారు. మంగళవారం విడుదలైన నీట్ పరీక్ష ఫలితాల్లో 720 మార్కులకు గాను 621 మార్కులు సాధించి ఆల్ ఇండియా ర్యాంకులో ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. దీంతో వైద్య విద్యలో మంచి ర్యాంకు సాధించి గ్రామానికి, తల్లిదండ్రులను మంచి పేరు సంపాదించి కుర్వ వేణుగోపాల్ ను అయిజ మండల మాజీ, సింగిల్ విండో అధ్యక్షుడు సంకాపురం రాముడు బుధవారం ఆ యువకుడిని ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థికి సూచించారు.

పాఠశాలల అభివృద్ధికి నిధుల మంజూరు

బిజినపల్లి,జూన్ 05 ప్రభాతవార్త : మండలంలోని గంగారం, బిజినేపల్లి క్లస్టర్ స్కూల్ అభివృద్ధికి నిధులు మంజూరైనట్లు జిల్లా ప్రజా పరిషత్ ఉపకార్య నిర్వహణాధికారి గోపాల్ నాయక్ తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బిజినేపల్లి ఆవరణలో బుధవారం పాఠశాల కమిటీలు ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. గోపాల్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలలకు తాగునీటి వసతి, టాయిలెట్ల పునరుద్ధరణ, కిటికీలు, తలుపులు మరమ్మతులు, విద్యుత్ పనులు లేని వాటికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పాఠశాలలకు మంజూరైన 25 వేల రూపాయలను ఖర్చు చేయాలని ఆదేశించారు. ఈ పనులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఈలు దామోదర్‌రెడ్డి, శివరాం, నవీన్, నోడల్ అధికారి రాములు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం కేసు నమోదు

అలంపూర్ జూన్ 5 ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల్ జిల్లా మానవపాడు మండలంలోని కోర్విపాడు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అదృశ్యమయ్యారు. అందుకు సంబంధించి ఎస్సై చంద్రకాంత్ తెలిపిన వివరాల మేరకు కొర్విపాడు గ్రామానికి చెందిన ఖాజా హుస్సేన్ 49 ఈనెల 4వ తేది న 12 గంటల సమయంలో నమాజ్‌కి వెళ్తున్నట్లు ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులకు చెప్పి ఇంటి నుంచి వెళ్లిపోయారు. ఎంతసేపు అయిన ఇంటికి రాకపోవడంతో సదరు వ్యక్తి కుటుంబసభ్యులు తమ బంధువులు, తమకు తెలిసిన వారి వద్ద అడిగినప్పటికి ఎలాంటి ఆచూకి లభించలేదు. ఈ మేరకు తన భక్త ఆచూకి కనిపెట్టాలని భార్య శంషిన్ బేగం బుధవారం ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కేసులపై న్యాయస్థానాల చుట్టూ తిరగకుండా పరిష్కారం చేసుకోవాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

వృధా కావన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈనెల శనివారం 8వ తారీకు రోజున వనపర్తి జిల్లా కోర్టులో జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమం ఉన్నందున కావున జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ఉన్నందున కావున జాతీయ లోక్‌దళత్ సామరస్య ధోరణితో రాజీ పడదగిన వివిధ కేసులపై న్యాస్థానాల చుట్టూ తిరగకుండా కేసుల పరిష్కారం చేసుకోవాలని సూచించారు. రాజి పడదగిన కేసుల్లో ఇరు వర్గాల వారిని పిలిపించి చిన్న చిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దని ఒకే గ్రామంలో ఉండేవారు ఎప్పుడు కలిసిమెలిసి ఉండాలని కాబట్టి రాజీమార్గం రాజమార్గం అని వారికి అర్థమయ్యే విధంగా తెలుపాలని జిల్లా పోలీస్ సిబ్బందికి సూచించారు. అదేవిధంగా న్యాయశాఖ అధికారులతో సమన్వయం ఏర్పరచుకొని విధులు నిర్వహించాలని సూచించారు జాతీయ లోకాదలత్ సాధ్యమైనంతవరకు ఎక్కువ మొత్తంలో కేసులు రాజీ పడే విధంగా చూడాలని అన్నారు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి రాజీ కాదక్కా కేసులలో రాజి శాతం పెంచాలని సూచించారు.

ప్రచార ఆర్భాటానికే పరిమితమైన బిఆర్ఎస్

మొదటి పేజీ తరువాయి భాగం..

బిఆర్ఎస్ పార్టీకన్నా కాంగ్రెస్ పార్టీకి లక్ష్మిపల్లి గ్రామంలో 201 ఓట్లు మెజార్టీ రావడం జరిగిందని తెలిపారు. హత్య కేసులో నేరస్తులను గుర్తించిన తర్వాతనే ఆ నేరస్తుల పేర్లు బయట పెట్టాలి కాని , ఆర్ఎస్పీ మాత్రం పేర్లను కనబరుస్తూ వీరే హత్య చేశారని ఎలా చెప్పగలుగుతారని ఇది తన స్థాయికి తగదని అన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న కృష్ణ ప్రసాద్ యాదవ్, మీడియా ముందే నేరం రుజువైతే చిన్నంబావి దగ్గర ఉన్న చెట్టుకు ఉరి వేసుకోవడానికి కూడా వెనుకాడనని చెప్పడం జరిగిందని, నాటి నుంచి నేటివరకు కూడా మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటూ స్థానికంగానే ఉన్నారని పారిపోయారని ఆరోపించడం ఆర్ఎస్పీకి తగదని అన్నారు. హత్యా సంఘటనలో నిజనిజాలు తేల్చి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు జంగ బీచుపల్లి యాదవ్, పసుపుల రంజిత్‌కుమార్, సురెందర్‌సింగ్, ఎంపిటిసి మహదేవ్‌గౌడ్, నాయకులు పెబ్బేటి తేజారెడ్డి, వడ్డెమాన్ బిచ్చన్న, సుధాకర్‌నాయుడు, ఆంజనేయులు, జ్యోతిగౌడ్, రవిందర్‌గౌడ్, ప్రభుగౌడ్, వెంకటేష్, శేఖర్ యాదవ్, సురేష్ యాదవ్ పాల్గొన్నారు.

డీకే అరుణకు అభినందనల వెల్లువ

మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 5, ప్రభాతవార్త : పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ అభ్యర్థిగా గెలుపొందిన డీకే అరుణకు అభినందనలు వెల్లువెత్తాయి. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆమె నివాసంలో ఉదయం నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలు కప్పి, బొకేలు అందజేసి పటాకులు కాల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ ఇది పాలమూరు ప్రజల విజయం అన్నారు. ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్

ఎంపీగా గెలుపొందిన డీకే అరుణకు నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్‌ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో అరుణమ్మను కలిసి అభినందనలు తెలిపారు. సీఎం ఇలాకాలో 7మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నా బీజేపీ జెండా ఎగురవేయడం గొప్ప విషయమన్నారు.

భాజపా కార్యకర్తకు ఆర్థిక సాయం

అందజేసిన బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి

మక్తల్‌రూరల్, జూన్ 05 ప్రభాతవార్త : ఉట్కూర్ మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో మంగళవారం భాజపా నాయకులు కొత్త నరసింహులు మరణించారు. వారి కుటుంబానికి భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి బుధవారం వారి ఇంటిని సందర్శించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించి వారి కుటుంబ సభ్యులకు ఐదువేల రూపాయలను ఆర్థిక సహాయం అందించి ఉదారతను చాటుకున్నారు. భాజపా కార్యకర్తలకు తను ఎప్పుడు అండగా ఉంటానని తెలిపారు. ఇలాంటి సమయంలోనే వారి కుటుంబానికి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు వావిళ్ల రవికుమార్‌రెడ్డి, జిల్లా నాయకులు వావిళ్ళ నరెందర్‌రెడ్డి, రాజప్ప, అశోక్‌కుమార్, మహేష్‌గౌడ్, పత్తి ఆంజనేయులు, ఎన్. రాఘవేంద్ర, కె.వెంకటప్ప, వి. శివకుమార్, రమేష్, అజిత్ సింహారెడ్డి, విజయ్‌కుమార్, యాదవరెడ్డి పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరం విజయవంతం..

మక్తల్,జూన్ 05 ప్రభాతవార్త : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం మక్తల్ పట్టణంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ సందర్భంగా మక్తల్ పట్టణంతో పాటు పరిసర గ్రామాలకు చెందిన దాదాపు 100 మందికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వీరిలో కంటిచూపు లోపంతో బాధపడుతున్న వారిని గుర్తించి శస్త్ర చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్‌కు తరలించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు బి. అంబదాసురావు తెలిపారు. కార్యక్రమంలో అనుగొండ శ్రీనివాసులు, డా. ప్రమోద్, సెక్రెటరీ లయన్ ఎం. వాదిరాజ్, డిస్ట్రిక్ట్ ఛైర్‌పర్సన్ చంద్రకాంత్‌గౌడ్, డిస్ట్రిక్ట్ ఛైర్‌పర్సన్ వి. నరెందర్, డిస్ట్రిక్ట్ ఛైర్‌పర్సన్ డివి చారి, జాయింట్ సెక్రెటరీ లయన్ పృథ్వీరాజ్, లయన్ ఎ. సత్యనారాయణ, లయన్ సాయి రమణ, లయన్ జి. శరణప్ప పాల్గొన్నారు.

ఏపీలో టిడిపి అధికారంలోకి వచ్చినందుకు జమ్ములమ్మ ఆలయంలో నేతల పూజలు

గద్వాల ప్రతినిధి జూన్5 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్లో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చినందుకు గద్వాల జిల్లా అధ్యక్షులు గంజిపేట రాములు బుధవారంప్రత్యేక పూజలు నిర్వహించారు. అఖండ విజయాన్ని సాధించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాలుగోసారి సిఎంగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాములు ఆధ్వర్యంలో జమ్ములమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన్నారు. ఈ విజయాన్ని తెలంగాణ తెలుగు దేశం పార్టీ తరపున జోగులాంబ గద్వాల తెలుగు దేశం పార్టీ నాయకులు, అభిమానులు, విజయాన్ని పురస్కరించుకోని జమ్ములమ్మ అమ్మవారికి పూజలు చేసి తెలుగుదేశం పార్టీ తెలుగు ప్రజలు ఉన్నంత కాలం విరాజిల్లాలని కాంక్షిస్తూ, ఆశిస్తూ మిఠాయిలు పంచుకోని తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గద్వాల తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ గంజిపేట రాములు, గద్వాల పట్టణ అధ్యక్షులు రవి యాదవ్, చిన్న పల్లె వెంకటన్న, మాచర్ల నాగరాజు, పేపర్ నరసింహులు పేరు జమన్న, తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

నీట్‌లో ప్రతిభ కనబర్చిన ఇరువురు విద్యార్థుల్ని సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు..!!

భూత్పూర్,జూన్ 5,ప్రభాతవార్త : నేషనల్ ఎలిజిబిలిటీ-కం-ఎంట్రెన్స్ టెస్ట్ (నీట్) మెడికల్‌లో ఆల్ ఇండియా బేస్డ్ ర్యాంకులు సాధించిన భూత్పూర్ పట్టణం నాల్గొవార్డుకు చెందిన ఇరువురు విద్యార్థులు లిక్కి హరినాథ్ గౌడ్ కుమారుడు లిక్కి ఆదిత్యనాథ్ గౌడ్,కటిక ఖాదర్ కూతురు అన్సర తజీన్‌లను బుధవారం రాత్రి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు టి మురళిధర్‌గౌడ్ శాలువలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.లిక్కి ఆదిత్యనాథ్ గౌడ్ 720కి గాను 640మార్కులు సాధించి ఆల్ ఇండియా స్థాయిలో 36వేల ర్యాంకు సాధించాడు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గడ్డం ప్రేమ్ కుమార్,గడ్డం రాములు, గడ్డం యాదయ్య,పులగుర్ల మల్లేష్,మేతరి రాము,గడ్డం భీమస్వామి,రవి,చంద్రశేఖర్‌లు నీట్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థుల్ని విద్యార్థుల తల్లితండ్రుల్ని, విద్యార్థుల్ని వారు అభినందించారు.

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన జిల్లా ఎస్పీ రితిరాజ్

గద్వాల ప్రతినిధి జూన్ 5 ప్రభాతవార్త : ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2024 థీమ్ సందర్భంగా జిల్లా ఎస్పీ మొక్కలు చాటారు. ఈ సంవత్సరం, 2024, ప్రపంచ పర్యావరణ దినోత్సవం థీమ్ " మన భూమి ", అనే నినాదంతో " జోగులాంబ గద్వాల జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా ఎస్పీ రితిరాజ్ మొక్కలు నాటడం జరిగింది. అదేవిధంగా ప్రతి ఒక్కరూ మొక్కటు నాటాలని సూచించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భూముల పునరుద్దరణ, ఎడారీకరణ కరువును తట్టుకోవడం . మన భవిష్యత్తు.మేము మన తరం పునరుద్దరణ, ఈ థీమ్ అధోకరణం, ఎడారీకరణ కరువుతో పోరాడుతున్న దేశం కోసం భూమి పునరుద్దరణ, ఎడారీకరణ, కరువును తట్టుకోవడం పైదృష్టి పెట్టాలన్నారు. ఇది ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణ వ్యవస్థలను రక్షించడానికి పునరుద్దరించాడానికి ప్రపంచ పిలుపు, ఇది స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి అవసరం అని జిల్లా ఎస్పీ తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ కొరకు పనిచేసే నిజమైన కార్యకర్తలపై నిందలా...?

కాంగ్రెస్ పార్టీలో ఇంటి దొంగలు ఎవరో చెప్పాలి...? వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజెంద్రప్రసాద్ యాదవ్...?

వనపర్తి ప్రతినిధి జూన్ 5 ప్రభాతవార్త : వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ నిన్న వనపర్తి రాజీవ్ చౌక్‌లో వనపర్తి ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోని ఇంటి దొంగల వల్ల వనపర్తి నియోజకవర్గంలో మెజార్టీ తగ్గిందని తోపించడం జరిగింది. వనపర్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అయ్యుండి బయటి నుండి వచ్చి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు తెలియని వాళ్ళు 20,30 సంవత్సరాలుగా పార్టీ కోసం పనిచేసిన వారిని ఇంటి దొంగలు ఇంటి దొంగలను నిందారోపణలు చేయడం ఎంత వరకు సమంజసం వమీ పక్కనే ఉన్న కొంతమంది బయటి దొంగలు కాంగ్రెస్ పార్టీలో చేరి 20,30 సంవత్సరాలుగా పనిచేస్తున్న వారిపై ఇలా విమర్శించడం సబబు కాదు ఎమ్మెల్యే ఎన్నికలలో మీకోసం జిల్లా అధ్యక్షులుగా నేను, జిల్లెల చిన్నారెడ్డి ఎంతో కష్టపడి పార్టీ కోసం పనిచేస్తున్న నిజాయితీగల కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా చూడాలి వనపర్తి కాంగ్రెస్ పార్టీలో ఇంటి దొంగలు అన్న మాటలను వాపసు తీసుకోవాలి అని డిమాండ్ చేయడం జరిగింది ఎమ్మెల్యే పార్టీ కోసం ఎవరు పని చేస్తున్నారు. ఎవరు చేయట్లెదు మిమ్మల్ని తప్పుదోవ పట్టిస్తున్న నాయకులు ఎవరిని గుర్తించాలి మనమందరం కలిసి వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి పని చేస్తూ రాబోవు స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకై పని చేయాలి తప్ప ఇలా ఇతరులపై విమర్శలు చేయడం మానుకోవాలి. వనపర్తి ఎమ్మెల్యే సొంత మండలం అయిన పెద్దమందడిలో బిజెపికి 772 ఓట్లు లీడ్ రావడం జరిగింది.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్

వనపర్తి పట్టణంలో బిజెపికి 1972 ఓట్లు లీడ్ రావడం జరిగింది. ఘణపురం మండలంలో బిజెపి పార్టీకి 1007 ఓట్లు లీడ్ రావడం జరిగింది పెబ్బేరు పట్టణంలోని బిజెపి పార్టీకి 823 ఓట్లు లీడ్ రావడం జరిగింది. వనపర్తి మండలంలో 1669,పెబ్బేరు మండలంలో1960, శ్రీరంగపురం మండలంలోని 809, రేవల్లి మండలంలోని 980, గోపాల్పేట మండలంలోని 490 వారిగా ఓట్లు కాంగ్రెస్ పార్టీకి లీడ్ రావడం జరిగింది జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఇంటి దొంగలు అని ఎమ్మెల్యే అంటున్నారు. కాంగ్రెస్ పార్టీలోనే కొందరు సెద్దలు నాయకులు ఎమ్మెల్యే పై చెప్పమని ఒత్తిడి తెచ్చి చెప్పించడం జరుగుతుంది ఎవరు అనేది ఇంటి దొంగలని జిల్లా అధ్యక్షునిగా నేను ఎమ్మెల్యేగా మీరు కూరుచని ఎవరు తప్పు చేవారో అంతర్గతంగా మాట్లాడడం వల్ల బాధ కలిగి ఈ ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది వనపర్తి మున్సిపల్ చైర్మన్ ఎమ్మెల్సీ ఎన్నికల కంటే ముందే కాంగ్రెస్ పార్టీలోకి రావడం జరిగింది వనపర్తి పట్టణ ప్రథమ పౌరుడై ఉండి కూడా తన వార్డులో 550 ఓట్లు బిజెపి పార్టీకి తీడు రావడం జరిగింది బయటి దొంగలు ఎమ్మెల్సీ ఎన్నికల కంటే ముందు ఓటు గోవాలో ప్రమాణాలు చేసి బిఆర్ఎస్ తప్ప ఎవరికి ఓటు వెయ్యరాదు అని చెప్పిన నాయకులు ఇంటి దొంగలని చెప్పడం మంచి పద్ధతి కాదని విజ్ఞప్తి చేస్తున్నాము ఎమ్మెల్యే ఎన్నికల్లో మీ కోసం పని చేసిన కాంగ్రెస్ పార్టీలో ఉన్న కౌన్సిలర్లను మున్సిపాలిటీ చైర్మన్ గా, మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఎందుకు చేయలేదు అడుగుతున్నాం మీరు కొంతమంది నాయకులకే ఎమ్మెల్యే కాదు వనపర్తి నియోజకవర్గం ప్రజలకు అందరికీ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎమ్మెల్యే గా మేము అదే విధంగా భావిస్తూ, గౌరవిస్తున్నాం.ఏఐసీసీ స్టేట్ కొఆర్డినేటర్ జిల్లెల ఆదిత్యరెడ్డి ఇరవై వేలు, జిల్లా అధ్యఓఉలుగా నేను ముప్పై వేల పాంప్లెట్లు స్వతహాగా ముద్రించడం జరిగింది వాటిని నియోజకవర్గం మొత్తం ఓటర్లకు పంచడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యఓఉలు నారాయణ, పెంటన్న, రాముల యాదవ్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దివాకర్,సేవదళ్ జిల్లా అధ్యక్షులు జానకిరాములు , ఎల్లయ్య ,బాబా అసెంబ్లీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గడ్డం వినోద్ , రాంచదర్, రామరాజు, మద్దిలేటి, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తిలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు..

- కుళ్లిపోయిన మాంసం..
- ఎక్స్పైరీ దాటిన మసాలాలు
- వెలుగులోకి విస్తుపోయే నిజాలు..
- యజమానులకు నోటీసులు, జరిమానా

వనపర్తి ప్రతినిధి, జూన్ 5 ప్రభాతవార్త : వనపర్తి పట్టణ ప్రజలకు ఆహార ప్రియులకు, బిర్యానీ లవర్స్‌కు అలర్ట్. వారం మొత్తం కష్టపడి వీకెండ్‌లో ఫ్యామిలీతో కలిసి ఏదైనా రెస్టారెంట్లకు, హోటళ్ళకు వెళ్లి తింటున్నారా ? పేరొందిన రెస్టారెంట్‌కు వెళ్లి కూర్చొని వేడి వేడి బిర్యాని, దానికి తగ్గట్టుగా చికెన్ లాలిపప్స్ చికెన్ 65, చికెన్ కబాబ్స్ ఆహారం విషం లాంటిదే అని నమ్మక తప్పదు మీరు లొట్టలేసుకుంటూ లాగించే ఆహార పదార్థాలు వారాల కొద్ది నిల్వ ఉంచి మీకు పెడుతున్నారంటే నమ్మక తప్పదు. వనపర్తి పట్టణంలోని చాలా మందిలో తమ ఇంటికి ఫ్రెండ్స్ కానీ బంధువులు కానీ వచ్చినప్పుడు రోటీన్‌కు భిన్నంగా హోటళ్ల వైపు మొగ్గు చూపుతుంటాం. ఎందుకంటే పది రూపాయలు ఎక్కువైనా సరే ఫుడ్ రుచితో పాటు శుభ్రత, నాణ్యతా ప్రమాణాలు కూడా పాటిస్తారని అందులో తింటే ఆరోగ్యానికి పెద్దగా ప్రమాదం ఉండదన్న గట్టి నమ్మకం అయితే ఆ గట్టి నమ్మకం కాస్త ఇప్పుడు గుడ్డి నమ్మకమని ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడుల్లో తేలిపోయింది.

భయంకరమైన నిజాలు బట్టబయలు..

రుచికి, శుభ్రతకు పెట్టింది పేరు అంటూ ఊదరగొట్టే పేరు మోసిన హోటళ్లు, రెస్టారెంట్లు, బార్లలో బండారాలు బయటపడుతున్నాయి. కుళ్ళిపోయిన మాంసం, ఎక్స్ పైరీ డేట్ దాటిన ప్రొడక్ట్, కల్తీ మసాలాలు, ఏ మాత్రం నాణ్యత లేని పదార్థాలను వాడటమే కాక, అపరిశుభ్రత వాతావరణంలో ఆహారాన్ని సిద్ధం చేస్తున్నట్లు సోదాల్లో అధికారులు గుర్తించారు. ఫుడ్ సేఫ్టీ రూల్స్ కూడా సరిగా పాటించడం లేదని అధికారులు వెల్లడించారు. వనపర్తి పట్టణంలో లక్ష పైగా జనాభా, దాదాపు 12 నుంచి 14 వరకు హోటళ్లు, రెస్టారెంట్లు ఉన్నాయి. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయిల్ నుంచి మొదలు ఉప్పు వరకు నిర్వాహకులు నాణ్యమైన వాటిని వినియోగించి క్వాలిటీ ఫుడ్‌ను అందించాలి. ఫుడ్ సేఫ్టీ అధికారుల, హెల్త్ ఇన్స్పెక్టర్ ఇచ్చిన లైసెన్సులు, వారిచ్చిన నియమ, నిబంధనలను పక్కన పెట్టిన ధనార్జనే ధ్యేయంగా హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులు వ్యాపారాన్ని సాగిస్తున్నారు. వంటగదులు పరిశుభ్రత పాటించడం లేదు.

పట్టణంలోని ఓ హోటల్‌లో తనిఖీ చేస్తున్న జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి

బిర్యానీలో కల్తీ మసాలాలు...?

ఫుడ్ తయారీలో ప్రతిది కల్తీ వస్తువులను ప్రోత్సహిస్తున్నారు. పైగా పాచిపోయిన ఆహారాన్ని తిరిగి వేడి చేసి పెడుతున్నారు. మాంసం అయితే రోజుల తరబడి ఫ్రిజ్‌లో పెట్టి దానికి మాసాలాలు దట్టించి మరుసటి రోజు వాడుతున్నారు. బిర్యానీలో, వెంట్రుకలు వస్తున్న సందర్భాలు లేకపోలేదు. ఈ జాబితాలో చిన్న హోటళ్లు నుంచి బడా హోటళ్ల నిర్వాహకులు ఉంటున్నారు. తరుచుగా మున్సిపాలిటికి నిత్యం 10 పైగా ఫిర్యాదులు ఇలాంటివే ఎక్కువగా వస్తున్నాయి. రుచి బేకేరిలో తనిఖీలు నిర్వహించారు. పలు పదార్థాలు తనిఖీ చేయ్యగా లిక్విడ్ కారామెల్ కలర్, వంటి ఆహార పదార్థాలు పాడైనట్లు గుర్తించారు. ఎఫ్ఎస్ఎస్ఏఐ లేబులింగ్ నిబంధనలను పాటించడం లేదని బ్రెడ్ల ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. నిల్వ చేసే ప్రాంతంలో బొద్దింకలు ఉన్నట్లు గుర్తించారు. రిఫ్రిజిరేటర్ లోపల నిల్వ చేయబడిన పదార్థాల్లో ఫంగస్ ఉన్నట్లు తేల్చారు. వల్లబ్ నగర్‌లోని ఆహ హోటల్‌లో తనిఖీలు నిర్వహించారు. వంటగదిలో దొరికిన సింథటిక్ ఫుడ్ కలర్‌లను అక్కడే వదిలేశారు. ఆహార నాణ్యత ప్రమాణాల విషయంలో అనుమానాలుంటే ఫుడ్ సేఫ్టీ అధికారులను సంప్రదించాలని ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ అధికారి నీలిమ కోరారు.

సీడ్స్ దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ అధికారుల దాడులు..

ఫర్టిలైజర్ దుకాణ యజమానులు నిబంధనలు పాటించాలి

ఇటిక్యాల,జూన్ 05 ప్రభాతవార్త : వ్యవసాయ సీజన్‌లో రైతులకు నిబంధనల ప్రకారం ఫర్టిలైజర్ దుకాణ యజమానులు నాణ్యత కలిగిన విత్తనాలను పంపిణీ చేయాలని టాస్క్‌ఫోర్స్ అధికారులు హెచ్చరించారు. బుధవారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో పలు సీడ్స్ దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రవల్లి కూడలిలోని మన గ్రోమోర్, శాంతి సీడ్స్, ఎస్‌కేఎస్ ట్రేడర్స్, వెంకటరమణ ఆగ్రో ఏజెన్సీస్, మనరైతు బజార్, వెంకటేశ్వర ఆగ్రో కెమికల్స్ వంటి సీడ్ షాపులను సందర్శించి రైతులకు విక్రయిస్తున్న వివిధ రకాల విత్తనాలను పరిశీలించారు. వానాకాలం ప్రారంభం కావడంతో రైతులు పత్తి, మిరప, కంది, ఆముదం వంటి విత్తనాలను పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నారని ఈ క్రమంలో సీడ్స్ దుకాణాల్లో బ్రాండెడ్ విత్తనాలను అమ్మకాలు చేయాలని టాస్క్‌ఫోర్స్ అధికారులు దుకాణాల యజమానులను టాస్క్‌ఫోర్స్ అధికారులు ఆదేశించారు. ఇదే అదునుగా భావించి రైతులకు నకిలీ విత్తనాలను అంటగడితే కఠిన చర్యలు తీసుకుంటామని అలంపూర్ తాలూకా టాస్క్‌ఫోర్స్ టీం సభ్యులు నాగేశ్వరరావు హెచ్చరించారు. అంతేకాక విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు ఒరిజినల్ రసీదులు తప్పనిసరిగా అందజేయాలని యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అయూబ్, హెడ్ కానిస్టేబుల్ అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి...

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్

వనపర్తిప్రతినిధి జూన్5 ప్రభాతవార్త:జూన్9న జరిగే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి అన్ని జిల్లాకలెక్టర్ అధికారులను ఆదేశించారు గ్రూప్-1 పరీక్షల నిర్వాహణపై బుధవారం ఉదయం ఐ.డి.ఒ.సిలోని సమావేశ మందిరంలో ఎగ్జాం చీఫ్ సూపరింటెండెంట్,పరీక్ష పరిశీలకులకు ఇచ్చిన ఒకరోజుశిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు నిబంధనలో సూచించిన ప్రతి పదాన్ని క్షుణ్ణంగా చదవాలని సూచించారు. ఏ ఒక్క చిన్న తప్పు జరగడానికి వీలు లేకుండా జాగ్రత్తగా నిబంధనలు ప్రకారం పరీక్షలు నిర్వహించాలని సూచించారు.ఈసారి బయోమెట్రిక్ హాజరు తీసుకుటుంన్నందున ఉదయం 9:30 నుండి అభ్యర్థులకు బయోమెట్రిక్ సజావుగా నిర్వహించాలని సూచించారు. సి.సి కెమెరాలు సరైన చోట పెట్టించడం, అవసరమైన మేరకు సిబ్బందిని నియమించుకోవడం, బెంచీలు, తాగునీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. రీజినల్ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్ చీఫ్ సుపరింటెండ్ లకు ప్రొజెక్టర్ ద్వారా పరీక్షల నిర్వహణ, నియమ నిబంధనల పై అవగాహన కల్పించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, రీజినల్ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్, చీఫ్ సూపరింటెండెంట్ లు, అబ్జర్వర్‌లు తదితరులు పాల్గొన్నారు.

యాక్తాపురంలో విద్యార్థినులకు యూనిఫాంల పంపిణీ

ఇటిక్యాల,జూన్ 05 ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలలో జూన్ 12 తెరచుకోనుండడంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థినీ, విద్యార్థులకు ప్రభుత్వం యూనిఫాములను మహిళా సంఘాల ద్వారా కుట్టించి పంపిణీ చేసేందుకు మండలంలో ఆరుచోట్ల మహిళా సంఘాల ద్వారా యూనిఫామ్‌లను కుట్టిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం మండల పరిధిలోని యాక్తాపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న బాలికలకు కుట్టించిన యూనిఫాములను జిల్లా డిఆర్‌డిఎ అధికారుల ఆదేశాలు, మండల విద్యా శాఖ ఆదేశాల మేరకు ఇందిరాక్రాంతి క్లస్టర్ సిసి బీచుపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణకు కుట్టించిన బాలికల యూనిఫాములను అందజేశారు. మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఒకటి నుండి పదవ తరగతి వరకు చదువుకుంటున్న విద్యార్థినీ, విద్యార్థులు దాదాపు 4800 మంది విద్యను అభ్యసిస్తున్నారు. అందరికీ జూన్ 12న పాఠశాలల ప్రారంభం అలాగే బడిబాట కార్యక్రమం చేపట్టేందుకు విద్యాశాఖ ఏర్పాట్లు చేపడుతోంది. ఆలోగా మండలంలో ఉర్దూ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు యూనిఫాంలు కుట్టించి పంపిణీ చేసేందుకు చర్యలు చేపడుతున్నారు.

కక్షిదారులు రాజీమార్గంలో కేసులు పరిష్కరించుకోండి..

గద్వాల ప్రతినిధి జూన్ 5 ప్రభాతవార్త: కక్షిదారులు ఏళ్ల తరబడి తమ కేసులతో కోర్టులు చుట్టు తిరగకుండారాజీమార్గంలో సివిల్ కేసులను పరిష్కరించుకోవడానికి అవకాశం ఉందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కె.కుశ తెలిపారు. బుధవారం గద్వాలలోని న్యాయసేవాధికార సంస్థచైర్మన్ కె.కుశతెలిపారు. బుధవారం గద్వాలలోని న్యాయస్థానంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంటాకవితా దేవితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 8న జిల్లాలోని గద్వాల, అలంపూర్ న్యాయస్థానంలో హైకోర్టు ఆదేశాల మేరకు రెండవ జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.భార్యభర్తల భూ తగాదాలు గృహహింస డ్రంక్ అండ్ డ్రైవ్ , చెక్ బౌన్స్,ఇన్సూరెన్సు తదితర రాజీపడదగ్గ కేసులు అన్నింటిని లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చు. జిల్లాలో ఇలాంటి1504 కేసులను గుర్తింపు హైకోర్టు దృష్టికి తీసుకెళ్లి చెప్పారు. 2000